సంచలన దినపత్రిక
# హంస కలం వార్త
PRGI :T/TG/2026/0126/4786/1242

రిపోర్టర్లు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విజయవంతంగా నడుస్తున్న హంస కలం వార్త పత్రికకు జిల్లాల వారీగా స్టాఫర్లు, మండలాల వారీగా
రిపోర్టర్లు కావలెను (అనుభవం గల వారికి ప్రాధాన్యత)
సంప్రదించవలసిన సెల్ నెంబర్
9346255044
9966555449

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 81 ,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-, గురువారం 09-04-2026

## వెనిజులా అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి రెడీ, భాష కూడా ఈజీగా నేర్చుకుంటాను

- అమెరికా అధ్యక్షుడిగా తన పదవీకాలం ముగిసిన తర్వాత, వెనిజులా అధ్యక్ష పదవికి పోటీ చేయడాన్ని పరిశీలిస్తానని ఆయన అన్నారు.



పశ్చిమ ఆసియాలో యుద్ధం క్లైమాక్సు చేరుకుంటున్న సమయంలో **మిగతా 2లో**

## కోమాలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ.

- పశ్చిమాసియాలో యుద్ధం మొదలై ఐదు వారాలు గడుస్తున్నా.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ ఆచూకీపై వీడని ఉత్కంఠ కొనసాగుతోంది



పశ్చిమాసియాలో యుద్ధం మొదలై ఐదు వారాలు గడుస్తున్నా.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ ఆచూకీపై వీడని ఉత్కంఠ కొనసాగుతోంది.ఫిబ్రవరి 28వ తేదీన **మిగతా 2లో**

## యుద్ధంలోకి మమ్మల్ని లాగలేరు

- హార్మూజ్‌ను తెరవడానికి త్వరలో అంతర్జాతీయ సదస్సు
- బ్రిటిష్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ ప్రకటన



లండన్: ఇరాన్‌పై జరుగుతున్న యుద్ధంలోకి తమను ఎవరూ లాగలేరని బ్రిటిష్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ తేల్చిచెప్పారు. ఈ యుద్ధంలో తాము పాల్గొనే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. **మిగతా 2లో**

## హైదరాబాద్ పాతబస్తీలో బెంగాలీలు ఉండలేని పరిస్థితి ఏర్పడింది



- బెంగాల్ ఎన్నికలు దేశద్రోహులు, బీజేపీకి మధ్య యుద్ధం
- హైదరాబాద్ పాతబస్తీలో శాంతిభద్రతలు క్షీణించాయని, అక్కడ బెంగాలీ కుటుంబాలు నివసించలేని పరిస్థితులు ఏర్పడ్డాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.
- పాతబస్తీకి ఒక రూల్, ఇతర ప్రాంతాలకు మరో రూల్ అమలు చేస్తున్నారా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు.

హైదరాబాద్ పాతబస్తీలో శాంతిభద్రతలు క్షీణించాయని, అక్కడ బెంగాలీ కుటుంబాలు నివసించలేని పరిస్థితులు ఏర్పడ్డాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. పాతబస్తీకి **మిగతా 2లో**

## మీ పాలనలో డొల్లతనాన్ని మాత్రమే ఎత్తి చూపా

- 7న త్రివేంద్రం వస్తా... అన్ని విషయాలు గణాంకాలతో మాట్లాడుకుందాం
- కేరళ ముఖ్యమంత్రి విజయన్‌కు సీఎం రేవంత్‌రెడ్డి ఘాటు లేఖ
- కేరళ సీఎం పినరయి విజయన్ కు రాసిన లేఖపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.
- పినరయి విజయన్ ఎప్పుడు సిద్ధమన్నా తాను చర్చకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు.
- పినరయి విజయన్‌కి రోల్ మోడల్స్ జ్యోతిబసు, సోమనాథ్ ఛటర్జీలా? లేక నరేంద్ర మోదీ, అమిత్ షానా? అని ప్రశ్నించారు.
- ఆయన నరేంద్ర మోదీని తన రోల్ మోడల్‌గా భావిస్తున్నారని, ఆయన పద్ధతులు కేరళ ప్రజలకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని విమర్శించారు.
- విజయన్ ఓ ముఖ్యమంత్రిలా కాకుండా, మరో నరేంద్ర మోదీ' తరహాలో ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

**విజయన్ మరో మోదీలా వ్యవహరిస్తుండు**

**త్వరలోనే ఆదిలాబాద్‌కు విమానాశ్రయం: రేవంత్ రెడ్డి**

**మీ డేటా పాతది**

**నేను కేరళ వ్యవస్థలను కించపర్చలేదు..**



కేరళ సీఎం పినరయి విజయన్ కు రాసిన లేఖపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.పినరయి విజయన్ ఎప్పుడు సిద్ధమన్నా తాను చర్చకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. ఆయన తిరువనంతపురంలో మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. పినరయి విజయన్‌కి రోల్ మోడల్స్ జ్యోతిబసు, సోమనాథ్ ఛటర్జీలా? లేక నరేంద్ర మోదీ, అమిత్ షానా? అని ప్రశ్నించారు. కానీ, ఆయన నరేంద్ర మోదీని తన రోల్ మోడల్‌గా భావిస్తున్నారని, ఆయన పద్ధతులు కేరళ ప్రజలకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని విమర్శించారు. విజయన్ ఓ ముఖ్యమంత్రిలా కాకుండా, మరో నరేంద్ర మోదీ' తరహాలో ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. **మిగతా 2లో**

## హరీష్ రావు అరెస్ట్ దుర్మార్గం.. రేవంత్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ



- బీఆర్ఎస్ నేత హరీష్ రావుతోపాటు ఇతర నాయకులను అరెస్ట్ చేయడం దుర్మార్గమని.. రేవంత్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు.
- పరిగి పర్యటనకు బయల్దేరిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావును మార్గమధ్యంలో అప్ప జంక్షన్ వద్ద పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు

బీఆర్ఎస్ నేత హరీష్ రావుతోపాటు ఇతర నాయకులను అరెస్ట్ చేయడం దుర్మార్గమని. **మిగతా 2లో**

## యువత ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలి

**కాంగ్రెస్ సర్కార్‌వి పిరికిపంద చర్యలు**

- కాంగ్రెస్ సర్కార్‌వి పిరికిపంద చర్యలు అంటూ బీఆర్ఎస్ నేతల అరెస్టుల పై కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.
- పరిగి నియోజకవర్గంలో తమ భూములను కాపాడుకోవడానికి పోరాడుతున్న రైతులకు మద్దతుగా వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను అక్రమంగా గృహ నిర్బంధం చేయడం, అరెస్టులు చేయడంపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా ఖండించారు.



కాంగ్రెస్ సర్కార్‌వి పిరికిపంద చర్యలు అంటూ బీఆర్ఎస్ నేతల అరెస్టుల పై కేటీఆర్ **మిగతా 2లో**

## ఈసారి పాక్ ఎన్ని ముక్కలు అయితదో ఆ దేవుడికే తెలియాలి



బెంగాల్‌పై కన్నేస్తే పాక్ ఎన్ని ముక్కలవుతోందో దేవుడికే తెలియాలి: రాజ్‌నాథ్ సింగ్

భవిష్యత్‌లో భారత్‌తో యుద్ధం వస్తే ఈసారి కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామని పాకిస్తాన్ డిఫెన్స్ మినిస్టర్ ఆసిఫ్ ఖవాజా చేసిన వివాదస్పద వ్యాఖ్యలకు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

భవిష్యత్‌లో భారత్‌తో యుద్ధం వస్తే ఈసారి కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామని పాకిస్తాన్ డిఫెన్స్ మినిస్టర్ ఆసిఫ్ ఖవాజా **మిగతా 2లో**

## "తెలంగాణ కూతురిగా కేరళ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను"

**"జై తెలంగాణ, జై కేరళ" అంటూ ప్రారంభించారు.**

- ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని విశ్వసించవద్దని, పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్ కూటమిని గెలిపించాలంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కేరళ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళలో కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేశారని, ఇచ్చిన హామీలు అమలు చేశామని నమ్మించే ప్రయత్నం చేశారని అన్నారు.



ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని విశ్వసించవద్దని, పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్ కూటమిని గెలిపించాలంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కేరళ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె **మిగతా 2లో**

## డంప్ యార్డ్ తరలింపునకు కృషి చేస్తా



- హుజూరాబాద్ నియోజకవర్గంలోని వేస్ట్ టు ఎనర్జీ (చెత్త నుండి విద్యుత్) ప్లాంట్ వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతినడమే ఎ కాకుండా, సారవంతమైన భూములు కాలుష్య కోరల్లో చిక్కుకుంటాయని..తక్షణమే ఈ డంప్ యార్డ్‌ను తరలించాలని డంప్ యార్డ్ జేఏసీ నాయకులు, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు విజ్ఞప్తి చేశారు.
- హుజూరాబాద్, సిర్సపల్లి ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలనుకుంటున్న ఈ ప్లాంట్ వల్ల భవిష్యత్తులో తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

హుజూరాబాద్ నియోజకవర్గంలోని వేస్ట్ టు ఎనర్జీ (చెత్త నుండి విద్యుత్) ప్లాంట్ వల్ల ప్రజల ఆరోగ్యం **మిగతా 2లో**

## 'రేవంత్.. మళ్లీ గెలవడం కాదు.. సింగిల్ డిజిటే మీకు'

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి హరీష్‌రావు ధ్వజమెత్తారు.
- మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందంటూ సీఎం రేవంత్ చేసే వ్యాఖ్యలను ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు హరీష్‌రావు.
- కాంగ్రెస్ మళ్లీ గెలవడం కాదు.. సింగిల్ డిజిట్‌కే పరిమితం అంటూ ఎద్దేవా చేశారు.
- మంగళవారం, ఏప్రిల్ 7వ తేదీ పరిగి పర్యటనకు వెళ్తున్న హరీష్‌రావును పోలీసులు అరెస్ట్ చేసి శంషాబాద్ పీఎస్‌కు తరలించారు.
- హరీష్.'మీరు మళ్లీ గెలవడం కాదు కదా.. ఈసారి సింగిల్ డిజిటే మీకు.
- రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ సింగిల్ డిజిట్‌కే పరిమితం అవ్వడం ఖాయం.
- ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా?, పరిగిలో రైతులను పరామర్శించేందుకు వెళ్తుంటే మమ్మల్ని అరెస్టు చేశారు.

**మహిళలను అరెస్ట్ చేయడం ప్రజా పాలనా?**

**దళితుల భూములపై దండయాత్ర ఎందుకు..**

**కచ్చితంగా పరిగి వెళ్లి తీరుతా..**



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి హరీష్‌రావు ధ్వజమెత్తారు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందంటూ సీఎం రేవంత్ చేసే వ్యాఖ్యలను ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు హరీష్‌రావు.కాంగ్రెస్ మళ్లీ గెలవడం కాదు.. సింగిల్ డిజిట్‌కే పరిమితం అంటూ ఎద్దేవా చేశారు. మంగళవారం, ఏప్రిల్ 7వ తేదీ పరిగి పర్యటనకు వెళ్తున్న హరీష్ రావును **మిగతా 2లో**

## డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటే లక్ష్యం



- రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటే తమ లక్ష్యమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ప్రకటించారు.
- జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేస్తామన్నారు.

రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటే తమ లక్ష్యమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ప్రకటించారు. **మిగతా 2లో**

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న యూరియా యాప్ ను తొలగించండి

**కరెంట్ కోతలు ఎత్తి వేయాలి**

**రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజ్**



సదాశివపేట **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 08 -26:** రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న యూరియా యాప్ ను తొలగించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. సదాశివపేట మండలం రేజింతల్, కంబాలపల్లి గ్రామాలు బుధవారం నాడు పర్యటించి రైతు సంఘం గ్రామ నూతన కమిటీలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జిల్లా ఉపాధ్యక్షులు జయరాజు మాట్లాడుతూ రైతులు యూరియా తెచ్చుకోవాలంటే ప్రభుత్వం పెట్టిన ఆన్లైన్ యాప్ వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులకు నష్టం చేసే ఈ అప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కొంతమంది రైతుల వద్ద స్మార్ట్ ఫోన్లు లేకపోవడం ఎలా చేయాలో తెలవకపోవడంతో, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఈ యొక్క యూరియా యాప్ ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, మండలంలో రైతులు పొలాలకు నీరు పెట్టుకోవడం కోసం సరైన సమయంలో కరెంటు రాక ఎప్పుడు వస్తుందో ఏప్పుడు పోతుందో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కరెంటు అధికారులు కరెంటు వేళలను రైతులకు తెలియజేయాలని, నిరంతర కరెంటు సరఫరా చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం సంఘం రైతు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, వార్డు సభ్యులు గోపాల్, రేజింతల్ గ్రామ కమిటీ అధ్యక్షులు గా నర్సింలు శివయ్య ఆనందం అశోక్ రామయ్య శ్రీనివాస్ చిన్ను మియా, కంబాలపల్లి గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షులుగా భూషణం అధ్యక్షులుగా నర్సింలు ఉపాధ్యక్షులుఖలీల్ కార్యదర్శి మహేష్, మాణిక్యం పాండు సురేష్ ప్రభాకర్ రెడ్డి, శేఖర్ పరుశురాం తదితరులు పాల్గొన్నారు

# ఆన్యువల్ ఫైరింగ్ ప్రాక్టీస్‌లో భాగంగా పోలీసు అధికారులకు ఫైర్ నైపుణ్యత శిక్షణ


**సంగారెడ్డి జిల్లా ఫైరింగ్ రేంజ్‌లో ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహణ**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



సంగారెడ్డి **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 08 -26:** సంగారెడ్డి జిల్లా లోకల్ ఆన్యువల్ ఫైరింగ్ ప్రాక్టీస్‌లో భాగంగా సంగారెడ్డి జిల్లా పోలీసు అధికారులు విధి నిర్వహణలో నైపుణ్యతను మరింతమెరుగుపరుచుకునేందుకు ఫైర్ నైపుణ్యతపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా ఫైరింగ్ రేంజ్‌లో నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు అధికారులు ఆయుధాల వినియోగంలో నైపుణ్యతనుపెంపొందించుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సమర్థంగా స్పందించేందుకు ఫైరింగ్ ప్రాక్టీస్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ శిక్షణలో జిల్లా పోలీసు అధికారులు అందరూ పాల్గొని, ఆయుధ వినియోగంపై ప్రాక్టికల్ అవగాహన పొందారు. పోలీసులు నిరంతరం శిక్షణ ద్వారా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ప్రజల భద్రత కోసం కట్టుబడి పనిచేయాలని ఎస్పీ జిల్లా పోలీసు అధికారులకు సూచించారు.

# ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నాం : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 08 -26:** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజల సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే పరమావధిగా పనిచేస్తున్నామన్నారు.

# చల్లని తాగునీరు శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి ప్రారంభించారు..







**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 08 -26:**"ప్రజల దాహం తీర్చేందుకు మరియు వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నల్లగండ్ల డివిజన్ నాయకులు మల్లికార్జున్ యాదవ్ (దయాకర్) ఆధ్వర్యంలో గుల్మొహర్ పార్క్ కాలనీ నందు ఏర్పాటు చేసిన చల్లని తాగునీరు (చలివేంద్రాన్ని) శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి ప్రారంభించారు..

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:** "ఈ తీవ్ర గ్రీష్మ కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అనేది నిజమైన మానవ సేవ అని,దాహంతో అలమటించే వారికి చల్లని నీళ్లు అందించడం కంటే గొప్ప దానం లేదు అని,మనం చేసే చిన్న సహాయం కూడా ఎవరికో పెద్ద ఆశగా మారుతుందని,అందుకే ప్రతి ఒక్కరూ చలివేంద్రం ఏర్పాటు చేసి,సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని అన్నారు..

# శ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

**మహోత్సవానికి పులిమామిడి మమత--రాజు దంపతులకు ఆహ్వానం**



సదాశివపేట **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 08 -26:** సదాశివపేట పట్టణంలోని శ్రీసంగమేశ్వర ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న శ్రీ దత్తాత్రేయస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు దంపతులను ఆలయ కమిటి సభ్యులు ముఖ్య అతిథులుగా ఆహ్వానించారు. ఇట్టి కార్యక్రమాలు తేది 09-04-2026 గురువారం నుండి మొదలుకొని తేది 12-04-2026 సోమవారం వరకు కొనసాగుతాయని ఆలయ కమిటీ సభ్యులు పులిమామిడి మమతకు వివరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను మమతకు అందజేసి, కార్యక్రమానికి విచ్చేసి ఆశీర్వదించాలని కోరారు.ఈ సందర్భంగా పులిమామిడి మమత రాజు దంపతులు మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, భక్తి భావం, సాంప్రదాయ విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. శ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తూ, నిర్వాహకులకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఇట్టి దైవ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాలను విజయవంతం చేసి ఆభగవంతుని కృపకు పాత్రులు కాగలరని పులిమామిడి మమత పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో బి.శైలజ, జయంతి, ఆకుల మంజుల, నీరజ, శైలజ, వసంత మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని కరపత్రం ఆవిష్కరణ



జహీరాబాద్ **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 08 -26:** భారతరత్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బహుజనులో ఉన్నతి కోసం నిరంతరం శ్రమించిన మానవతావాది కార్మికుల హక్కుల కోసం పోరాడిన సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ భవన్లో కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ డి శ్రీనివాస్ కో కన్వీనర్లు డి ఇస్మాలప్ప రామ్ తీర్థ నర్సిములు బీ మచ్చేందర్ ట్రెజరర్ డి కృష్ణ సలహాదారులు మొగులయ్య గౌతం రామచందర్ భీమ వంశీ బి నర్సయ్య ఎల్ జనార్దన్ అనంతరావు మాదినం అంజయ్య కే బిచ్చయ్య డి విటల్ పొట్టుపల్లి బాలరాజ్ మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీస్ సహకార సంస్థ యొక్క వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించిన సైబరాబాద్ సీపీ



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 08 -26:** సైబరాబాద్ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ మూడవ సర్వసభ్య సమావేశం బుధవారం రోజు కమిషనరేట్ ఆడిటోరియం లో సైబరాబాద్ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ప్రెసిడెంట్ సైబరాబాద్ సీపీ డా. ఎమ్.రమేష్, అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశంలో సెక్రటరీ ఎస్ బీ ఏడీసీపీ ఎస్. రవికుమార్ స్వాగతోపన్యాసం ఇస్తూ ఇట్టి సొసైటీ 1951 వ సంవత్సరం లో హైదరాబాద్ రూరల్ జిల్లా నందు ఏర్పాటు చేసారని, 10 రూపాయలతో మొదలుకొని దినదినాభివృద్ధి చెందుతూ ఇప్పుడు 100 కోట్ల టర్నోవర్ కు చేరినది అని తెలిపారు. ఉపాధ్యక్షులు అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ మాట్లాడుతూ, గత ఆర్థిక సంవత్సరంలో సొసైటీ కార్యకలాపాలు మరియు సభ్యుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యలను వివరించారు. ఈ కాలంలో 681 మంది సభ్యులకు 8.5 శాతం వడ్డీతో రూ. 43,09,25,000 రుణాలను అందించామని తెలిపారు. అలాగే చనిపోయిన ఆరుగురు సభ్యుల కుటుంబాలకు అంత్యక్రియల ఖర్చుల కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేశామని, 93 మంది సభ్యులకు చెందిన 105 మంది పిల్లలకు రూ. 9.65 లక్షల స్కాలర్‌షిప్‌లు ఇచ్చామని పేర్కొన్నారు. వీటితో పాటు మరణించిన నలుగురు సభ్యులకు సంబంధించిన రూ. 9,87,864 రుణాన్ని పూర్తిగా మాఫీ చేసినట్లు ఆమె వెల్లడించారు.సిపిసిసిఎస్ అధ్యక్షులు, సైబరాబాద్ సీపీ డా. ఎమ్.రమేష్ మాట్లాడుతూ, సైబరాబాద్ పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబాల సంక్షేమానికి పోలీసుశాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. సిపిసిసిఎస్ (జూజజూ) పనితీరును ప్రశంసిస్తూ, రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా ఈ సంస్థ అత్యంత పారదర్శకంగా, దిగ్విజయంగా నడుస్తోందని కొనియాడారు. సభ్యుల పొదుపు మరియు ఆర్థిక భద్రత విషయంలో సంస్థ తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని పేర్కొన్నారు. సొసైటీకి వచ్చిన ఇన్కమ్ టాక్స్ నోటీసుల విషయంలో ఆర్థిక నిపుణుల సలహాలు తీసుకుంటామని, ఆ సమస్యను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కోశాధికారి జి. మల్లేష్ ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ 13 శాతం డివిడెండ్ ప్రకటించి తీర్మానాలను ప్రవేశపెట్టగా, కోఆపరేటివ్ డిపార్ట్మెంట్ నుండి టి. రమాదేవి గారు హాజరై సంస్థ కార్యకలాపాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్., అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, సైబరాబాద్ సీఏఆర్ హెడ్క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ట్రాఫిక్ డీసీపీ -1 రంజన్ రతన్ కుమార్ మరియు వివిధ పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# అల్లాపూర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో స్థానిక సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు బండి రమేష్






**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 08 -26:** సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని పేద ప్రజల పక్షాన నిలబడుతుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. బుధవారం అయన స్థానిక నాయకులతో కలిసి అల్లాపూర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో స్థానిక సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రజలు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. మైసమ్మ చెరువు పరిసర ప్రభుత్వాలను ఆయన పరిశీలించారు. మైసమ్మ చెరువు పూడ్చి కబ్జా చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువు పూడ్చివేతకు కారకులైన వారితోనే తిరిగి అక్కడ పోసిన మట్టిని తరలించేలా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .గత పాలకుల హయాంలో చాలా వరకు చెరువులు కనుమరుగయ్యాయని తిరిగి వాటిని పునరుద్ధరించేందుకు హైడ్రాధికారులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. చెరువులో గుర్రపు డెక్కను తొలగించి దోమల సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. బస్తీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని దీన్ని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని నిధులకు ఎలాంటి లోటు లేదని రమేష్ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, విటల్ రెడ్డి ,బర్కత్ అలీ ,జమీర్ ,మస్తాన్ రెడ్డి , వాజిద్ పాషా, సఫీ ,మున్నూర్ ,దినేష్ ,సుధా, గంధము రాజు, లక్ష్మణ్ ,ఇమ్రాన్ , సోను, సఫీ , మొయినుద్దీన్, సుంకన్న ,కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో దుర్భాషల వ్యాఖ్య పోస్ట్ చేసిన నిందితుడిని పట్టుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 08 -26:** సైబరాబాద్, 08 ఏప్రిల్ 2026. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో అవమానకరమైన, దుర్భాషల వ్యాఖ్యను పోస్ట్ చేసిన కేసును సైబర్ క్రైమ్ పోలీసులు, సైబరాబాద్ ఛేదించారు. దర్యాప్తు సందర్భంగా ఆ అభ్యంతరకర కంటెంట్‌ను పోస్ట్ చేసిన నిందితుడిని గుర్తించి అరెస్టు చేశారు.

**కేసు వివరాలు:** నిందితుడిని చెన్నయ్య రుంజాలా, నివాసం గుంటూరు గా గుర్తించారు. అతను ఖాళీ సమయంలో తరచుగా యూట్యూబ్‌లో రీల్స్ చూస్తుండేవాడు. ఇటీవల నటి రేణు దేశాయ్‌కు సంబంధించిన ఒక రీల్‌ను చూసిన తర్వాత, తన యూట్యూబ్ ఖాతా ద్వారా దుర్భాషలతో కూడిన అభ్యంతరకర వ్యాఖ్యను పోస్ట్ చేశాడు. నిందితుడు గుంటూరులో ఉన్న సమయంలో సైబర్ క్రైమ్ పోలీసులు అతన్ని పట్టుకుని, పట్టుకున్న కారణాలను తెలియజేసి గచ్చిబౌలి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. పరిశీలనలో నిందితుడు ఆ వ్యాఖ్యను పోస్ట్ చేసిన మొబైల్ ఫోన్‌ను సమర్పించాడు.

**ప్రజలకు సూచనలు:** సోషల్ మీడియా వినియోగదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి మరియు దుర్భాషలు, అపకీర్తికర లేదా అవమానకర వ్యాఖ్యలను పోస్ట్ చేయకుండా ఉండాలి. సోషల్ మీడియాలో అభ్యంతరకర కంటెంట్‌ను పోస్ట్ చేయడం చట్టపరమైన చర్యలకు దారి తీస్తుంది. పౌరులు డిజిటల్ వేదికలను బాధ్యతగా వినియోగించాలి మరియు సైబర్ నేరాలను సమీప సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో లేదా 1930 సైబర్ హెల్ప్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయాలి. మరిన్ని వివరాల కోసం సైబరాబాద్ పోలీస్ అధికారిక కమ్యూనికేషన్ ఛానళ్లను అనుసరించండి.

# బ్రిడ్జ్‌ను పరిశీలించిన ఎంపీ గడ్డం వంశీ




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 08 -26:** ఇటీవల పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో పెద్దపల్లి పార్లమెంట్ సమస్యలను గట్టిగా ప్రస్తావించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని కూనవరం బ్రిడ్జ్‌ను పరిశీలించారు. బ్రిడ్జ్ నిర్మాణాలను పర్యవేక్షించిన ఎంపీ గారు, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనుల పురోగతిపై ఆరా తీసి, అవసరమైన మార్గదర్శకాలు వేగవంతం చేయాలని ఆదేశించారు. స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, కూనవరం ప్రాంత అభివృద్ధికి తాను పూర్తిగా కృషి చేస్తానని ఎంపీ తెలిపారు.

# టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల సహజ మరణానికీ యూబీఐ రూ. 10 లక్షల బీమా



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 08 -26:** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఖదీ×) తీపి కబురు అందించింది. తమ బ్యాంకులో శాలరీ అకౌంట్ కలిగిన ఆర్టీసీ సిబ్బందికి సామాజిక భద్రతను మరింత పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు కేవలం ప్రమాదవశాత్తూ జరిగే మరణాలకు మాత్రమే వర్తిస్తున్న బీమా సౌకర్యాన్ని, ఇప్పుడు సహజ మరణాలకు (చీఫ్‌బత్ఖుశ్రీ ఐమఫ్ప్త) కూడా వర్తింపజేస్తున్నట్లు ప్రకటించింది.

**ముఖ్య విశేషాలు:** రూ. 10 లక్షల ఆర్థిక భరోసా: యూనియన్ బ్యాంక్‌లో శాలరీ అకౌంట్ కలిగి ఉన్న ఉద్యోగి సహజంగా మరణించినా, వారి కుటుంబానికి ఇన్సూరెన్స్ కంపెనీ వారి నిబంధనల మేరకు రూ. 10 లక్షల ఉచిత బీమా సొమ్ము అందుతుంది.

**ఏప్రిల్ 1 నుండి అమలు** : ఈ నూతన నిబంధన 2026, ఏప్రిల్ 1వ తేదీ నుండి అమల్లోకి వచ్చింది.

# భక్తి వైభవంతో శ్రీ భాష్యకార్ల ఉత్సవాలు

**ఏప్రిల్ 13 నుండి 22 వరకు శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహణ**

తిరుపతి, **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 08 -26:** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో జగద్గురు శ్రీ భాష్యకారులు వారి వార్షిక ఉత్సవాలు ఏప్రిల్ 13 నుండి 22వ తేదీ వరకు భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు ఉదయం 7.30 గంటలకు శ్రీ భాష్యకారులవారిని బంగారు తిరుచ్చిపై ఆలయ చిన్నమాడ వీధులలో ఊరేగింపుగా తీసుకువెళ్తారు. సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పెద్దమాడ వీధులలో విశేష ఉత్సవం జరుగుతుంది. ఉదయం ఊరేగింపు అనంతరం ఆలయంలో తిరుమంజనం, సాత్తుమొర, ఆస్థానం కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా ఏప్రిల్ 21న భోగి తేరు, 22న సాత్తుమొర వేడుకలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తనున్నాయి. అనంతరం ఏప్రిల్ 23న గంధపొడి ఉత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ పవిత్ర ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ భాష్యకారుల వారి కటాక్షాన్ని పొందాలని టీటీడీ కోరుతోంది. టీటీడీ ముఖ్య ప్రజాసంబంధాల అధికారిచే జారీ చేయబడినది

# కుప్పెనకుంట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 08 -26:** పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, ఎంఆర్ఓ, సర్పంచ్ నారుమళ్ళ వెంకటేశ్వరరావు, సీసీ కిన్నెర వెంకయ్య, ఇంచార్జ్ కర్నాటి జ్యోతి, గద్దె శ్రీనివాసరావు, శీలం వెంకటేశ్వర రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఆర్ఓ మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# రోజ్‌మేరీతో ఇన్ని లాభాలా ఆరోగ్యానికి బూస్ట్,

# జుట్టు, చర్మం అందం రెట్టింపు







సెలబ్రిటీల మెరిసే చర్మం రహస్యం బయటపడింది. ఈ నూనెను ఉపయోగించడం వల్ల మీ చర్మం కూడా ప్రకాశవంతంగా ఉంటుంది. చాలా మంది బాలీవుడ్ నటీమణులు రోజ్మేరీ ఆయిల్ ను ఉపయోగిస్తారని తెలిసింది. తద్వారా ఎంత మేకప్ వేసుకున్నా వారి చర్మం ఎల్లప్పుడూ తాజాగా, స్పష్టంగా ఉంటుందని చెబుతున్నారు. మీరు రోజ్మేరీ నూనెను మీ ముఖం మీద, మీ జుట్టుకు కూడా ఉపయోగించవచ్చు అంటున్నారు బ్యూటీషియన్లు. రోజ్మేరి ఆయిల్ ఉపయోగాలేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు. ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు.

**1 / 5**

రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది.

**2 / 5**

ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి. ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి.

**3 / 5**

ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది. ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది.

4 / 5

రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది. రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది

## ఉదయాన్నే ఈ 3 లక్షణాలు కనిపిస్తున్నాయా..?

# వామ్మో.. పెను ప్రమాదంలో పడుతున్నట్లే..

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం అనేది ఒక సాధారణ సమస్య.. అయితే దాని లక్షణాలు చాలా బాధాకరంగా ఉంటాయి. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, నడుము దిగువ భాగంలో లేదా పొత్తికడుపులో తీవ్రమైన నొప్పి, మూత్రంలో మంట, అవరోధం, వాంతులు, వికారం మొదలైన లక్షణాలు కనిపిస్తాయి. అదే సమయంలో, దాని కొన్ని లక్షణాలు ఉదయం కూడా కనిపిస్తాయి, వీటిని పొరపాటున కూడా విస్మరించకూడదు. శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో.. మూత్రపిండాలు (కిడ్నీలు) ఒకటి.. ఇవి ముఖ్యమైన విధులను నిర్వహిస్తాయి.. రక్తాన్ని ఫిల్టర్ చేయడం ద్వారా శరీరం నుండి విషాన్ని తొలగించడంలో మూత్రపిండాలు సహాయపడతాయి. కానీ కొన్నిసార్లు కొన్ని రసాయనాలు పేరుకుపోవడం వల్ల, చిన్న స్ఫటికాలు ఏర్పడటం.. అంటే మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడటం ప్రారంభిస్తాయి.. ఇది చాలా తీవ్రమైన సమస్యలను కలిగిస్తుంది. మూత్రపిండాలలో రాయి ఉన్నప్పుడు, దాని లక్షణాలు మన శరీరంపై కనిపిస్తాయి. ముఖ్యంగా ఉదయం, మన శరీరం మూత్రపిండాల్లో రాళ్లకు సంబంధించిన అనేక లక్షణాలను చూపుతుంది. అయితే.. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే.. ఉదయం పూట కొన్ని లక్షణాలు కనిపిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే ఎక్కువగా కనిపించే 3 లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకోండి..


**ఉదయం నిద్ర లేచినప్పుడు తీవ్రమైన వెన్ను నొప్పి లేదా నడుము నొప్పి..**

మూత్రపిండాల్లో రాళ్లకు అత్యంత సాధారణమైన.. ప్రారంభ లక్షణం నడుము లేదా వీపులో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి. సాధారణంగా ఈ నొప్పి ఒక వైపు, కుడి లేదా ఎడమ వైపు ఎక్కువగా ఉంటుంది.. కొన్నిసార్లు ఇది కడుపు నుంచి తొడల వరకు వ్యాపిస్తుంది. ఉదయం నిద్ర లేచిన వెంటనే ఈ నొప్పి ఎక్కువగా అనిపిస్తుంది, ఎందుకంటే ఉదయం శరీరం చాలా సేపు ఒకే స్థితిలో ఉంటుంది.. మూత్రాశయం నిండి ఉంటుంది. మూత్రపిండాల్లో రాళ్ల నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. ఎంతగా అంటే ఆ వ్యక్తికి త్వరగా ఉపశమనం లభించదు..

**ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం**

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం అనిపించవచ్చు. మూత్రపిండాల్లో రాయి మూత్ర నాళంలో ఇరుక్కుపోయినప్పుడు ఇది జరుగుతుంది. దీనివల్ల మూత్ర విసర్జన చేస్తున్నప్పుడు తీవ్రమైన మంట, అడపాదడపా మూత్ర విసర్జన లేదా మూత్రాశయాన్ని పూర్తిగా ఖాళీ చేయలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అటువంటి పరిస్థితిలో, కొన్నిసార్లు మూత్రంలో స్వల్ప రక్తం లేదా దుర్వాసన రావచ్చు. దీనివల్ల ఇన్ఫెక్షన్ కూడా రావచ్చు. మీరు రోజూ ఇలాంటి సమస్యను ఎదుర్కొంటుంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

**వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించడం**




ఉదయం, కిడ్నీలో రాళ్ల కారణంగా వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించవచ్చు. కిడ్నీలో రాళ్లు శరీర డీటాక్స్ వ్యవస్థను ప్రభావితం చేస్తాయి.. దీని కారణంగా ఉదయం నిద్రలేచిన వెంటనే వాంతులు లేదా వికారం అనిపిస్తుంది. ఇది సాధారణంగా నొప్పి లేదా ఇతర లక్షణాలతో జరుగుతుంది. చాలా మందికి శరీరంలో తల తిరగడం, అలసట, భారంగా అనిపించవచ్చు.

**ఇలా అనిపిస్తే ఏమి చేయాలి..**

ఇది సాధారణమే కావచ్చు. కానీ మీరు తెల్లవారుజామున 2 నుండి 3 రోజులు నిరంతరం అలాంటి లక్షణాలను చూస్తుంటే, దానిని విస్మరించవద్దు. అటువంటి పరిస్థితిలో, వెంటనే వైద్యుడిని సంప్రదించి తనిఖీ చేయించుకోండి. వారు చెప్పిన సలహాలు సూచనలను పాటించండి..

# థైరాయిడ్ రోగులు తప్పక తీసుకోవల్సిన ఆహారాలు ఇవే..!




థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి. థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది.. థైరాయిడ్.. ఇదొక ప్రాణాంతకమైన ఆరోగ్య సమస్య. సకాలంలో గుర్తిస్తే వైద్యపరంగా చికిత్స చేయవచ్చు. కానీ ఆలసత్వం చేస్తే అది క్యాన్సర్‌గా మారే ప్రమాదం లేకపోలేదు. థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి.

థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది 6 ఆహారాలు తప్పక తీసుకోవాలి..

**థైరాయిడ్ ఉన్నవారు ఏమి తినాలి?**

**సాల్టెడ్ నట్స్**

బ్రెజిల్ నట్స్, మకాడమియా నట్స్, హాజెల్ నట్స్.. వీటిల్లో సెలీనియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన థైరాయిడ్ పనితీరుకు ఉపయోగపడుతుంది. వీటన్నింటినీ కలిపి రోజంతా స్నాక్స్ మాదిరి ప్యాకెట్‌లో నిల్వ చేసి.. అప్పుడప్పుడు తీసుకోవచ్చు.

**కాల్చిన చేపలు**

చేపలలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, సెలీనియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఇన్ఫ్లమేటర్ తగ్గించడంలో సహాయపడతాయి. కాల్చిన సాల్మన్, కాడ్, సీ బాస్, హాడాక్, పెర్చ్‌లను భోజనంలో తినవచ్చు. ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలు.. పోషించలేక దొంగగా మారిన మొగుడు! టిష్యూ వాడే వారికి అలర్ట్.. ఇవి ఎంత డేంజరో తెలుసా? ఇంటి కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం.. రోడ్డు ఇంజనీర్ అరెస్ట్! స్టార్టప్ కంపెనీలో %జనూ%గా 'శునకం' నియామకం.. సీటు కూడా కావాలట!

**పాల ఉత్పత్తులు**

పెరుగు, ఐస్ క్రీం, పాలు వంటి పాల ఉత్పత్తులలో మంచి మొత్తంలో అయోడిన్ ఉంటుంది. థైరాయిడ్ గ్రంథులు పెరగకుండా నిరోధించడానికి అయోడిన్ అవసరం.

**గుడ్లుజి**

గుడ్లలో సెలీనియం, అయోడిన్ రెండూ మంచి మొత్తంలో ఉంటాయి. గరిష్ట ఆరోగ్య ప్రయోజనాల కోసం మొత్తం గుడ్డును తీసుకోవడం మంచిది. ఎందుకంటే పచ్చసొనలో ఎక్కువ పోషకాలు ఉంటాయి.

**క్యాబేజీ, బ్రోకలీ**

బ్రోకలీ, కాలీఫ్లవర్, క్యాబేజీ, చైనీస్ క్యాబేజీ వంటి మొదలైన కూరగాయలు థైరాయిడ్ సమతుల్యతకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

**పండ్లు**

థైరాయిడ్‌ను సమతుల్యంగా ఉంచడానికి అయోడిన్‌తో పాటు సెలీనియం, విటమిన్ డి కూడా అవసరం. దీనితో పాటు పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు కూడా చాలా ముఖ్యమైనవి. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## చికెన్ బిర్యానీ ఇష్టమా.. లేజీ గర్ల్ రెసిపీని ట్రై చేయండి.. తక్కువ సమయంలోనే రెడీ..



సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే తయారవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు . కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఈ రుచికరమైన బిర్యానీని ఆస్వాదించవచ్చు వంటగదిలో గంటల తరబడి గడపడం ఇష్టపడని వారిలో మీరు కూడా ఒకరా? అయినా సరే బిర్యానీ తినడం అంటే ఇష్టమా.. అయితే ఇది మీ కోసమే.. సోషల్ మీడియాలో వైరల్ అయిన 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే సిద్ధమవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు. కుటుంబ సభ్యులతో కలిసి ఈ టేస్టీ టేస్టీ బిర్యనీని హ్యాపీగా ఆస్వాదించవచ్చు. ఈ వైరల్ అవుతున్న వీడియో ప్రకారం ఈ చికెన్ బిర్యానీ రెసిపీ ఆరుగురికి సరిపోతుంది. కనుక బిర్యానీ తినాలనిపిస్తే ఈ చికెన్ బిర్యనీని ట్రై చేయండి.. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఈ బిర్యానీ రుచిని ఆనందించండి.

**చికెన్ బిర్యానీకి కావలసిన పదార్థాలు:**

చికెన్ బ్రెస్ట్- 2 వర్కింగ్ ఉమెన్ కోసమే ఈ సింపుల్ టిప్స్ .. ఈజీగా వంట చేసుకోండి.. లేటుగా అయినా లేటెస్ట్‌గా.. అరుదైన ఆ అతిథులను చూసేందుకు క్యూ..! ఎక్కువ సేపు కూర్చుంటున్నారా ఎన్ని వ్యాధులకు వెల్కమ్ చెబుతున్నారా ఈ యోగానాలతో వెర్టిగో (తలతిరగడం) సమస్యకు చెక్ పెట్టండి.. బాస్మతి బియ్యం- 3 కప్పులు బంగాళాదుంప- 2 టమోటా- 2 అల్లం-వెల్లుల్లి పేస్ట్- 1 టేబుల్ స్పూన పచ్చి మిరపకాయలు- 5 బిర్యానీ మసాలా (మీకు నచ్చినది)- 1 ప్యాకెట ఉప్పు- రుచికి సరిపడా కారం- 1 స్పూన్ పసుపు 1/2 స్పూన్ దాల్చిన చెక్క- కొంచెం యాలకులు- 4 వెన్న- 1 టేబుల్ స్పూన పెరుగు- 2 టేబుల్ స్పూన్ పుదీనా- కొంచెం కొత్తిమీర- కట్ట వేయించిన ఉల్లిపాయలు- 1 కప్పు మసాలా దినుసులు- 1 టేబుల్ స్పూన్ బిర్యానీ ఆకు- 1

**తయారీ విధానం:**

1. ముందుగా ఉల్లిపాయలను సన్నగా నిలువుగా కోసి.. అవి క్రిస్పీగా, ముదురు గోధుమ రంగులోకి వచ్చే వరకు వేయించి పక్కన పెట్టుకోండి.
2. ఇప్పుడు బియ్యాన్ని శుభ్రంగా కడిగి.. మసాలా దినులుసులు, బిర్యానీ ఆకు వేసి నానబెట్టండి. తర్వాత చికెన్ బ్రెస్ట్, బంగాళాదుంపలు ,టమోటాలను ముక్కలుగా కోయండి.
3. మందపాటి పాన్ తీసుకుని స్టవ్ మీద పెట్టి దానిపై నూనె రాసి, అల్లం-వెల్లుల్లి పేస్ట్, మిరపకాయలు వేసి, టమోటాలు వేసి మెత్తబడే వరకు వేయించాలి.
4. ఇప్పుడు చికెన్, బంగాళాదుంపలు, పెరుగు, బిర్యానీ మసాలా, సుగంధ ద్రవ్యాలు, మసాలా దినుసులు వేసి బాగా కలిపి కనీసం 15 నిమిషాలు వేయించాలి. ఇలా చేయడం వలన పదార్థాలు పూర్తిగా కలిసిపోతాయి.
5. ఇప్పుడు మరిగించిన బియ్యం మీద బిర్యానీ మసాలా చల్లి వేడి నీరు పోసి బియ్యం 80 శాతం ఉడికిన తర్వాత దింపేయ్యండి.
6. ఇప్పుడు పాన్ లో చికెన్ టొమాటో మసాలా మిశ్రమం వేసి పచ్చి మిరపకాయలు, వేయించిన ఉల్లిపాయల ముక్కలు చల్లి.. పైన ఉడికించిన అన్నం వేయండి.
7. ఆపై ఈ మిశ్రమంపై బిర్యానీ మసాలా, ఫుడ్ కలర్, వెన్న మిశ్రమాన్ని వేసి దానిమీద బటర్ పేపర్ వేసి కవర్ చేయండి. దాదాపు 15 నిమిషాలు ఉడికించండి. అంతే సింపుల్ గా చికెన్ బిర్యానీ రెడీ.. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియా యూజర్స్ ని ఓ రేంజ్ లో షేక్ చేస్తోంది. ముఖ్యంగా బిర్యానీ లవర్స్ ని తెగ ఆకట్టుకుంటుంది

## మీరూ మామిడి పండు తిన్నాక టెంక పడేస్తున్నారా? ఆగండాగండీ..



పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ మామిడి పండ్లు తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. మామిడి పండ్లలో రాజు. పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ దీన్ని తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం మామిడి పండు విత్తనాలను ఆరోగ్యానికి ప్రభావవంతమైన మూలికగా భావిస్తున్నారు. ఆరోగ్యానికి ఈ విత్తనాలు ఎలా ఉపయోగపడతాయో ఇక్కడ తెలుసుకుందాం.. మనం సాధారణంగా మామిడి గుజ్జును తినేసి, దాని టెంకను పారేస్తాం. కానీ దాని నుంచి తయారుచేసిన పొడికి చాలా వ్యాధులను నయం చేసే శక్తి ఉందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అందుకే వీటిని చెత్తబుట్టలో వేసే ముందు కాస్త ఆలోచించడం మంచిది. మామిడి పండు లోపల ఉండే విత్తనం ఎండబెట్టి పొడిగా చేసుకోవాలి. ఈ పొడిని తీసుకోవడం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, అధిక రక్తపోటు ప్రమాదం తగ్గుతుంది. మామిడి పొడిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించవచ్చు. ఇది మధుమేహంతో బాధపడేవారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మామిడి పొడిలోని విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. వైరస్లు, బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. మామిడి పొడిలోని క్రియాశీల సమ్మేళనాలు కాలేయాన్ని శుభ్రపరుస్తాయి. దాని పనితీరును మెరుగుపరుస్తాయి. ఫలితంగా కాలేయం మరింత శక్తివంతంగా పనిచేస్తుంది. వ్యర్థాలను సులభంగా తొలగిస్తుంది. మామిడి పొడిలో కాల్షియం, భాస్వరం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. ఈ ఖనిజాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. ఈ పొడి పిల్లలతో పాటు పెద్దల అభివృద్ధికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పొడి శరీరంలో మంటను తగ్గించే లక్షణాలను కలిగి ఉంటుందని పరిశోధనల్లో తేలింది. కీళ్ల నొప్పులు ఉన్నవారికి మామిడి విత్తనాల పొడి ప్రయోజనకరంగా ఉంటుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పొడిని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. ఈ పొడిలోని ఫైబర్ కంటెంట్ అజీర్ణం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. మామిడి పొడి నుంచి తీసిన నూనె చర్మానికి సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. ఇది పొడి చర్మాన్ని మృదువుగా చేస్తుంది. ఇందులో తేనె లేదా పాలు కలిపి ఫేస్ ప్యాక్‌గా అప్లై చేయడం వల్ల చర్మం కాంతివంతంగా ఉంటుంది.

**మామిడి పొడిని ఎలా తయారు చేయాలంటే?**

మామిడి గింజలను ఎండలో బాగా ఎండబెట్టాలి. తరువాత వాటిని మిక్సీలో పొడిగా చేసుకోవాలి. తరువాత ఈ పొడిని టీలో కలిపి ప్రతిరోజూ తాగవచ్చు. లేదా స్మూతీలు, జ్యూస్‌లలోనూ చేర్చుకోవచ్చు. ఇది శరీరానికి శక్తిని అందిస్తుంది. ఇది దీర్ఘకాలిక ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది

## రుచిగా ఉంటుందని మీరూ ఫ్రైలు ఇలా చేస్తున్నారా? ఈ పొరబాటు గుండెపోటుకు రహదారి..



కూరగాయలతో రుచికరమైన క్రిస్పీ ఫ్రై వంటకాలు చేసే అలవాటు మనలో చాలా మందికి ఉంటుంది. అయితే వంట కోసం మార్కెట్లో దొరికే రకరకాల నూనెలు వాడుతుంటారు. ఇక కూరలు, వేపుడు వంటి ఆహారాలు తయారు చేసిన తర్వాత అధిక నూనె వినియోగంతోపాటు చివరిలో వాటిపై నెయ్యి కూడా చిలికిస్తారు.. చాలా మంది ఇళ్లలో రకరకాల కూరగాయలతో రుచికరమైన క్రిస్పీ ఫ్రై వంటకాలు చేస్తుంటారు. అయితే వంట కోసం మార్కెట్లో దొరికే రకరకాల నూనెలు వాడుతుంటారు. ఇక కూరలు, వేపుడు వంటి ఆహారాలు తయారు చేసిన తర్వాత అధిక నూనె వినియోగంతోపాటు చివరిలో వాటిపై నెయ్యి కూడా చిలికిస్తారు. అయితే ఈ అలవాటు అంత మంచిది కాదని నిపుణులు అంటున్నారు. తరచూ ఇలా వంట నూనెల విషయంలో చేసే పొరబాట్లు శరీరంలో వివిధ సమస్యలకు కారణం అవుతాయట. ముఖ్యంగా గుండె జబ్బుల సమస్యలు అధికమవుతాయని హెచ్చరిస్తున్నారు. కూరగాయలను ఏ నూనెలో వేయించాలో తెలుసుకోవాలి. రుచి కోసం చేసే పొరబాట్లు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో నిపుణుల మాటల్లో మీ కోసం.. ఆరోగ్యానికి ఎటువంటి హాని కలిగించకుండా ఏ నూనె వాడాలి? కూరగాయలను ఎలా వేయించాలి? వంటి విషయాల గురించి నిపుణులు ఏం చెబుతున్నారంటే.. వంటలో ఆవాల నూనె లేదంటే నువ్వుల నూనెను వినియోగించడం సురక్షితమని చెబుతున్నారు. ఈ నూనెలు తక్కువ మొత్తంలో ఉపయోగించడం వల్ల శరీరానికి ఎటువంటి హాని జరగదు. అయితే కూరగాయలు వేయించేటప్పుడు, వాటిని నెయ్యితో వేయించడానికి ప్రయత్నించాలి. పప్పులను వేయించడానికి కూడా, నూనెకు బదులుగా నెయ్యిని వాడటం మంచిది. ఇది శరీరంలో ఒమేగా 3, ఒమేగా 6 సమతుల్యతను కాపాడుతుంది. శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది.